# సర్దార్ పాపన్నగౌడ్ సేవలు మరువలేనివి



కులకచర్ల : పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బొంరాస్‌పేట: తంకిమెట్ల గ్రామంలో..

కులకచర్ల, ఏప్రిల్ 2 : మండల కేంద్రంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. పాపన్నగౌడ్ వెనుకబడిన వర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు. బహుజనుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్పవ్యక్తి పాపన్నగౌడ్ అని కులకచర్ల మండల గౌడ సంఘాల అధ్యక్షుడు మాలె కృష్ణయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాములు గౌడ్ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘాల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, మాలె నారాయణగౌడ్, మాలె వెంకటయ్యగౌడ్, విజయ్ గౌడ్, శివకుమార్‌గౌడ్, రాంచంద్రయ్యగౌడ్, అమృతయ్యగౌడ్. అశోక్ గౌడ్, వెంకటేశ్‌గౌడ్, పెంటయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, దళిత సంఘాల నాయకులు, నాగని వెంకట్‌రాములు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# పౌరాణిక నాటకాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయి





పెద్దేముల్ , ఏప్రిల్ 2 : మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలో మునిరంగస్వామి చరిత్ర అనే వీధి నాటకాన్ని పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, స్థానిక నేత రాంరెడ్డితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరాణిక నాటకాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయన్నారు. కళాకారులకు రూ. 11వేలు విరాళంను కూడా అందించారు. అలాగే మాదారం సంజీవరెడ్డి రూ. 11వేలు అందించారు. ఈ సందర్భంగా భజన మండలి భక్తులు నాటక ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులను సన్మానించారు.

**దోమ:** వీధి నాటకాలు భక్తిభావాన్ని పెంపొందిస్తాయని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఊటుపల్లిలో ఆంజనేయ స్వామి భజన భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి మహత్యం వీధి నాటకాన్ని ప్రదర్శించగా కార్యక్రమానికి శరత్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కళాకారులను అభి నం దించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహులు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్, బొంగు మల్లేశ్, మణికంత, సత్యనారాయణ, అనంతయ్య, జగన్, నారాయణ పాల్గొన్నారు.

## సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇప్పించండి

**స్పీకర్‌కు పులుమద్ది గ్రామస్తుల వినతి**

వికారాబాద్, ఏప్రిల్ 2 : కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్న భూమికి పట్టాలు ఇప్పించాలని పులుమద్ది గ్రామ రైతులు కోరుతున్నారు. దాదాపు 100 మంది సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 100 మంది రైతులు దాదాపుగా 200 ఎకరాల భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. 1985 కు ముందు ఈ భూమి ప్రభుత్వ భూమిగా ఉండేదని, కానీ 1985 తరువాత ఫారెస్ట్ భూమి అంటూ ఫారెస్ట్ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని తెలియజేశారు. దానిలో సాగు చేస్తుంది బీసీ,ఎస్సీ వర్గాలకు చెందిన రైతులు ఉన్నారని చెప్పారు. కొందరు రైతులకు పట్టాలు కూడా ఉన్నాయని, కొందరికి గతంలో భూమికి శిస్తు కట్టిన రశీదులు ఉన్నాయని వివరించారు. స్పీకర్ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు విన్నవించారు. స్పీకర్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. స్పీకర్ ను కలిసిన వారిలో రైతులు సుదర్శన్,అంజయ్య, లక్ష్మణ్, దానయ్య, బిచ్చయ్య, నర్సింహులు, భుజంగం తదితరులు ఉన్నారు.

## ఉరేసుకొని ఆత్మహత్య

పూడూరు, ఏప్రిల్ 2 : ఇంట్లో ఎవరులేని సమయంలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పూడూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. చన్గోముల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై మధు సూధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... పూడూరు మండల కేంద్రంలోని కద్మూరి ప్రసాద్ (29) లారీ క్లినర్‌గా పనిచేస్తు న్నాడు. గత కొంత కాలం నుంచి వివాహం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. వివాహం జరుగక పోవడంతో రోజు మద్యా నికి బానిసయ్యాడు. మంగళవారం రాత్రి అధిక మద్యం సేవించి ఇంట్లోనే దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి కె.బుచ్చయ్య బుధవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన

కులకచర్ల, ఏప్రిల్ 2 : ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కులకచర్ల పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామస్తులకు, ఉపాధి హామీ కూలీలకు అవగా హణ కల్పించారు. ఈ సందర్భంగా పోలీ సులు మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎక్కు వగా అవుతున్నాయని, సైబర్ నేరగాళ్లకు చాలా మంది మోసపోయి డబ్బులు పోగొ ట్టుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా ఫోన్ పోయిన వెంటనే ఖాతాల నుంచి డబ్బులు పోతున్నాయని, ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే బ్యాంకర్‌కుగాని, కస్టమర్ కేర్‌గాని ఫోన్ చేసి ఖాతాలను హోల్డ్‌లో పెట్టించాలని, అటువంటప్పుడే డబ్బులు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు డ్రా చేసుకోవడానికి అవకాశం ఉండదన్నారు.

## ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



బొంరాస్‌పేట, ఏప్రిల్ 2 : మేడిచెట్టుతండా గ్రామపంచాయతీ అనుబంధంగా ఉన్న బొడబండతండాకు చెందిన యువకుడు చందర్‌నాయక్ ఆర్మీలో ఉద్యోగం సాధించడంతో బుధవారం సన్మానించారు. పేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి సంకల్పబలంతో ఉద్యోగం సాధించిన యువకుడికి తండా ప్రజలు, మిత్రులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, శంకర్, మల్లేశ్, సంతోష్, సయ్యద్, నితిన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



తాండూరు రూరల్, ఏప్రిల్ 2 : తాండూరు మండలం, ఉద్దండాపూర్‌లోని ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. కాలనీలోని అన్ని వార్డుల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా సీసీ రోడ్డు పనులు వేస్తున్నట్లు మాజీ సర్పంచ్ శివరాజ్ అన్నారు. గ్రామంలో రూ.10 లక్షలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌసొద్దీన్, కుర్వ గోపాల్, సికిందర్, అంబదాస్, అబ్దుల్ రహీమ్ ఉన్నారు.

## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి



యాదవసంఘం అధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడికి సన్మానం

బొంరాస్‌పేట, ఏప్రిల్ 2:దుద్యాల్ మండలం పోలేపల్లి రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలను యాదవ హక్కుల పోరాటసమితి జాతీయ అధ్యక్షులు రాములు యాదవ్, జిల్లా అధ్యక్షులు పుర్ర పెంటయ్య అధ్వర్యంలో నిర్వహించారు.కురుమ,యాదవులు ఐక్యంగా ఉండి తమకు రావాల్సిన వాటా,హక్కులను సాధించుకునేందుకు పోరాడాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడిని పెంటయ్య,సంఘం సభ్యులు శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,వెంకటేష్, నర్సింహులు, బాలప్ప, అంజి, శేఖర్, సారంగి, చంద్రశేఖర్, మొగులయ్య, నరేశ్,వెంకట్‌రాములు,గుండప్ప పాల్గొన్నారు.

## సజావుగా ముగిసిన పదోతరగతి పరీక్షలు



ధారూరు, ఏప్రిల్2: పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కెరెళ్లిలల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ధారూరు, ధారూరు(బాలికల), నాగారం, కెరెళ్లి, కుక్కింద, తరిగోపుల, నాగసముందర్, మోమిన్‌కలాన్, కేజీబీవీ పాఠశాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఏడురోజులుగా నిర్వహించిన పరీక్షలు నేటితో ముగిశాయి.

## రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేయాలి

పరిగి, ఏప్రిల్ 2 : రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేయాలని తెలంగాణ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అందె విజయకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి నెలాఖరు వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ, ఇంకా 40 శాతం వరకు రైతు రుణమాఫీ మిగిలి ఉందన్నారు. రైతు కుటుంబాన్ని యూని ట్‌గా తీసుకొని రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామన్నారని, ఇచ్చిన వాగ్దానం ప్రకారం అందరు రైతులకు సంబంధించి రూ. 2లక్షల వరకు రుణమాఫీ డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలన్నారు. రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన డబ్బులు రుణమాఫీ కాని ఖాతాలలో వడ్డీ ల కింద జమ చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం వారం రోజులలో రుణమాఫీ, రైతు భరోసా పూర్తి చేసి మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనుమతులులేని ఫంక్షన్ హాల్‌కు నోటీసులు

వికారాబాద్ , ఏప్రిల్ 2 : వికారాబాద్ మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టిన యజమానికి ఇటీవల మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారంలో (వికారాబాద్– గోధుమగూడ) రోడ్డులో అనుమతులు లేకుండా పెద్ద ఫంక్షన్‌హాల్‌ను నిర్మాణం చేశారు. గతంలో ఇక్కడ చిన్నపాటి రూం నిర్మాణం చేసి చిన్న చిన్న పార్టీలకు రెంట్ కు ఇచ్చేవారు. ప్రస్తుతం రూమ్ లను తొలగించి దాని ప్రదేశంలోనే 800 మంది కెపాసిటీతో పెద్ద ఫంక్షన్ హాల్, దాంతో పాటు బర్త్ డే పార్టీలు నిర్వహించేందుకు మరో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. దీనికి అనుమతులు తీసుకుంటే పెద్ద మొత్తంలో మున్సిపల్ శాఖ కు టాక్స్ వచ్చేది. మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే నోటీసులు అందజేస్తామని, నోటీసులకు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## జిల్లా నుంచి మంత్రివర్గంలో బీసీలకు అవకాశం కల్పించాలి

పరిగి, ఏప్రిల్ 2: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో బీసీలకు అవకాశం కల్పించాలని టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి రంగారెడ్డి నుంచి బీసీలకు మంత్రివర్గంలో స్థానం కేటాయించకపోవడం బాధాకరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు దశాబ్దాల నుంచి ఉమ్మడి రంగారెడ్డిలో బీసీల భాగస్వామ్యం లేకుండాపోయిందన్నారు. అందువల్ల ఇప్పటికైనా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భూతగాదాలతో దాడికి పాల్పడిన ఐదుగురి అరెస్టు

పరిగి, ఏప్రిల్ 2: భూ తగాదాల విషయంలో ఇరువర్గాలు పరస్పరం దాడికి పాల్పడిన ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. భూ తగాదాలతో పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమ్మిరె సత్యనారాయణ, వెంకటేశ్, ప్రవీణ్, ఆనంద్, శంకర్ కలిసి కారుతో ఎదుటి వర్గం వారిని చంపాలనే ఉద్దేశంతో మార్చి 23వ తేదీన ప్రధాన రహదారిపై కారును వేగంగా నడిపిస్తూ ఇద్దరు వ్యక్తుల మీదికి ఎక్కించారు. దీంతో ఇరవురి కాళ్లు విరిగాయని పేర్కొన్నారు. రెండు వర్గాల వారు సినిమా ఫక్కీలో ఒకరినొకరు కొట్టుకొని విధ్వంసం సృష్టించారని తెలిపారు. కొమిరె సత్యనారాయణ, వెంకటేశం, ప్రవీణ్, శంకర్, ఆనంద్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేసి ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

## 109 దరఖాస్తుల స్వీకరణ

దౌల్తాబాద్, ఏప్రిల్ 2: రాజీవ్ యువ వికాసం పథకానికి దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 109 దరఖాస్తులు వచ్చినట్లు దౌల్తాబాద్ ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఈ అంశంపై కార్యాలయంలో సమీ క్ష నిర్వహించారు.

# లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ



ధారూరు: కేరెళ్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్/ధారూరు ఏప్రిల్ 2 : ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌక ధర దుకాణంలో, ధారూరు మండల పరిధిలోని కేరెళ్లి గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథ కంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో నూత నంగా 22,404 రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముభారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**కొడంగల్:** పేదలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తసీల్దార్ విజయ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని, మండల పరిధిలోని పెద్ద నంది గామ గ్రామంలో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్‌తో పాటు నాయకులు నందారం ప్రశాంత్, యూసుఫ్, కృష్ణంరాజు, నయూం, సంజీవ్‌రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్:** మండల పరిధిలోని బురాన్‌పూర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, వడిచర్లలో గోపాల్‌రెడ్డి అధ్వర్యంలో లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.



కొడంగల్, ఏప్రిల్ 2: శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం స్వామివారికి బంగారు రథంపై ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పట్న నరేందర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర స్థలంలో ఎద్దులతో బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎద్దులకు వెండితో కూడిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 2 : శ్రీరామ నవమి సందర్భంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఈ నెల 6వ తేదీన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రావాలంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను గ్రామపెద్దలు,యువకులు అందించారు. కార్యక్రమంలో యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రవిగౌడ్, మహేందర్, దేశ్యానాయక్, హీరునాయక్, రాఘవేందర్‌రెడ్డి, సురేశ్, అనంత్‌గౌడ్,సోమ్‌నాథ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం



కులకచర్ల, ఏప్రిల్ 2: చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రమౌళి, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా దామోదర్, కోశాధికారిగా గోవర్ధన్, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శులుగా అడివయ్య, పవన్, బన్నీ, ప్రవీణ్, సాంస్కృతిక కార్యదర్శిగా విష్ణు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల మండల నాయకులు అశోక్, కుమార్, రమేశ్, వెంకటయ్య, శివ, సభ్యులు సంపత్, నర్సింహులు, వెంకటయ్య, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాలు



పశువైద్యశాలలో రైతులకు గడ్డివిత్తనాలను అందిస్తున్న ఏడీ డా.నోహ

కొడంగల్, ఏప్రిల్ 2: వేసవిలో పశువుల మేతకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా నాణ్యమైన పశుగ్రాస విత్తనాలను ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తుందని పశువైద్యాధికారి ఏడీ డా.నోహ తెలిపారు. బుధవారం స్థానిక పశువైద్య ఆసుపత్రిలో రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించినప్పుడే అవి ఆరోగ్యంగా ఉండి అధికపాల దిగుబడిని అందిస్తాయన్నారు. వేసవిలో గడ్డి కొరత ఏర్పడుతుంది కాబట్టి దాన్ని అధిగమించేందుకు గాను రైతులకు 75 శాతం సబ్సిడీతో కేవలం రూ. 123కు అందిస్తామన్నారు.. మార్కెట్‌లో వీటి ధర దాదాపు రూ 400లకు పైగా ఉంటుందని, నాణ్యమైన గడ్డి విత్తనాలను సబ్సిడీపై రైతులు అందుకొని పశుగ్రాసాన్ని పెంచి పశువులకు అందించాలని సూచించారు. అదేవిధంగా శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఎద్దులతో బండలాగుడు పోటీల సందర్భంగా ప్రత్యేకంగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డా.పరమేష్‌తో పాటు సిబ్బంది వెంకటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

పెద్దేముల్, ఏప్రిల్ 2: గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన పెద్దేముల్ మండలంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెద్దేముల గ్రామ శివారులోని కోట్‌పల్లి వాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వలో ఓ మహిళ మృతదేహం (35) కనిపించింది. బుధవారం తెల్లవారు జామున మృతదేహన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మహిళను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ముఖంపై పెట్రోల్ పోసి అంటించి కాల్వలో పడేసి వెళ్లి ఉంటారని, మృతురాలి ముఖంపై, ఎడమ చేతి భాగం కాలిన గాయాలు ఉన్నాయని పెద్దేముల్ పోలీస్‌లు తెలిపారు. సంఘటన స్థలానికి తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, ఎస్ఐ గిరి చేరుకొని మహిళ మృతదేహం ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఆమె ఎడమ చేతిపై యశోద అనే పేరుతో పచ్చ బొట్టు ఉన్నట్లు గుర్తించారు. మృతురాలు గులాబీ ఎరుపు రంగు చీర ధరించి ఉందని తెలిపారు. అనంతరం క్లూస్ టీం, డాగ్ స్కాడ్ బృం దాలు చేరుకొని మహిళ మృతికి గల కారణాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మృతికి గల కారణాలను తెలుసుకోవడానికి, ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలో పూర్తి సమాచారం అందిస్తామని తెలిపారు. మరోవైపు మృతురాలి ఆచూకీ తెలిస్తే సెల్ నం. 87125670053,87125670051లకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు.

## సీసీ రోడ్డు పనుల తనిఖీ

దౌల్తాబాద్, ఏప్రిల్ 2: దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ సుదర్శన్‌రావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా ఉండాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LAND FOR SALE**

★ 20 గుంటల భూమి వికారాబాద్‌కు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్నది. ఫామ్‌హౌస్‌కు మరియు ప్లాటింగ్‌కు ఉపయోగపడుతుంది. ధర: కోటీ 20 లక్షలు. సిట్టింగ్‌లో కొంత తగ్గుతుంది. Ph: 8309240590.
NT-336457

**CHANGE OF NAME**

★ I, KETHAVATH MOTHILAL NAIK, S/o. Kethavath Lachiramulu Naik, R/o. P.No. 28, Venkateshwara Colony, Munuganoor (V), Abdullapurmet (M), RR (D), hereby inform that My Daughter Name in Aadhar wrongly mentioned as KETHAVATH TRIVENI. As per Birth Certificate KETHAVATH TEJA SRI is correct Name.
NT-Jella

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## అసైన్డ్ భూముల కబ్జాతో పాటు అక్రమ నిర్మాణాలు ఆపాలి



పూడూరు, ఏప్రిల్ 2: అసైన్డ్ భూ ముల కబ్జాతో పాటు అక్రమ నిర్మా ణాలను ఆపాలని స.హ చట్టం మండల కో–కన్వీనర్ గోపాల్ పేర్కొన్నారు. బుధ వారం పూడూ రు మండలం ఎన్కెపల్లి గ్రామ రెవె న్యూ పరిధిలో అన్యాక్రాంత మౌ తున్న ఆసైన్డ్ భూములపై మండల ఎంపీవో సుందర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డికి మండల నాయకుడు శ్రీశైలం, మన్నెగూడ రాములు కలిసి ఫిర్యాదు చేశారు. ఎన్కెపల్లి గ్రామానికి చెం దిన 99 సర్వే నంబర్‌లోని ఆసైన్డ్ భూములో స్థానిక ఆధికార పార్టీ నాయకులు రిటైర్మెంట్ ఆర్మీల పేర్లతో ఎన్వోసీ సర్టిఫికెట్లు సృష్టించి అక్రమంగా కబ్జాలు చేస్తు న్నారని ఆరోపించారు. కబ్జాల అనంతరం నగరవాసులకు ఎకరం భూమిని కోట్ల ల్లో విక్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 13 మంది ఇతర ప్రాంతా లకు చెందిన వ్యక్తులకు స్థానిక నాయకుల సహకారంతో 65 ఎకరాల వరకు కబ్జాలు చేసి నిర్మాణాలు, ఇతర వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. సర్వే నంబర్ 99/2లో ఓ మహిళ భూమిని శ్రీధర్‌రావు కబ్జా చేసి అందులో భవనం నిర్మా ణాలు చేస్తునట్లు అధికారులతో వివరించారు. రెవెన్యూ శాఖ అధికారులు ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. గతంలో ప్రభుత్వం పంపిణి చేసిన పేదలకే భూములు దక్కేల చూడాలని వారు కోరుతు డిమాండ్ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962